# Prathibha Awards - Cheques distributed for 2016-17 Batch

తేది:06.06.2018

ద్రావిడ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రతిభా పురస్కారాలకు సంబంధించి ఎంపికైన విద్యార్థులు ప్రభుత్వం అందించే మెడల్స్, నగదు బహుమతులను వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ అందజేశారు. 2016-17 విద్యా సంవత్సరానికి సంబంధించి ద్రావిడ విశ్వవిద్యాలయంలోని 35 మంది ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర రాజధాని విజయవాడలో ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన విద్యార్థులు ముఖ్యమంత్రి చేతులు మీదుగ అవార్డులు అందుకున్నారు. అయితే కొంత మంది విద్యార్థులు అవార్డుల స్వీకరణోత్సవానికి హాజరు కాలేదు. హాజరుకాని వారికి బుధవారం వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ తన చాంబర్‌లో గోల్డ్‌మెడల్, ధృవీకరణ పత్రాలను అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే రూ.20వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావులు పాల్గొన్నారు.

